# చేతులు కాలాక...

రచన :

శ్రీ కాళ్ళ గోవిందరావు,

పూజ్యనీయులైన తండ్రిగారికి మీ కుమార్తె సుమబాల నమస్కరించి వ్రాయునది...

నాన్నా!

జీవితంలో కష్టసుఖాల ఒడిదుడుకులలో విసిగివేసారిపోతున్న మీకు నేను మరికొంత మనశ్శాంతిని దూరం చేస్తున్నాను, నేను చేసింది తప్పు, పాపం అని లోకులు అంటారు, నన్ను కన్నందుకు మిమ్మల్ని కూడా ఆడిపోసుకుంటారు అది లోక సహజం! కాని, పరిస్థితులకు మనుషులు బానిసలు కావాలి! అది దైవ ప్రేరణ! దాన్నెవరూ ఎదిరించలేరు.

మొదటినుంచీ మానవ జీవితాలు కొన్ని నియమాలకు సాంప్రదాయాలకు కట్టుబడిపోయాయి! కాలం మారుతున్నా మారని, మార్చుకోలేని మన సాంప్రదాయాల యినుపపాదాలక్రింద పడి నలిగి, కృశించి పోతున్నాయి ఎన్నో కుటుంబాలు, ఎందరో మనుషులు!

నాన్నా!

పురాతన సాంప్రదాయాలన్నా, సంఘకట్టుబాట్లనా నీకు పట్టింపు ఎక్కువ, మనపరిస్థితులు మారిపోతున్నా నీవు మాత్రం యింకా ఆ పుక్కుపంజరంలో నుండి బయట పడలేక, మమ్మల్ని పడనివ్వకుండా ఆ సాంప్రదాయాల కబంధ హస్తాలలో మూడు పువ్వులూ ఆరుకాయలుగా విరాజిల్ల వలసిన మా భావి బంగారుబాటను నీ చేతులారా నాశనం చేస్తున్నావు.

నాన్నా!

అలాగని ఆచార వ్యవహారలను మంటగలకమని కాదు నా అభిప్రాయం, దేనికైనా పట్టు, విడుపులుండాలి, మారుతున్న కాలంతో పాటుగా మనం కూడా మారుతుండాలి, మిమ్మల్ని కన్న తండ్రిగా నేను మీకు చెప్పేటంతటి దాన్ని కాను. కాని, ఇంత కట్టుదిట్టంగా వుంటున్న మీరు ఇప్పటివరకూ జీవితంలో ఏం సాధించారు? ఈ సంఘం మీకేం బహుమానం ఇచ్చింది? ఆలోచించండి. అందుకే ధైర్యం చేసి నాదారి నేను చూసుకుంటున్నాను. కోర్కెలను చంపుకొని జీవించటం కన్నా వాటిని తీర్చుకొని సుఖపడటం మంచిదని సుధాకర్, నేను కలిసి జీవిత యాత్ర సాగించడానికి వెళ్ళిపోతున్నాను. మాగురించి మీరేమీ బెంగపడవద్దు. అన్నయకు, అక్కయ్యకైనా సరే మంచి సంబంధాలు చూసి వెంటనే వివాహం చెయ్యండి, చేతులు కాలాక జాగ్రత్త కోసం ఆలోచించటం అవివేకం!

ఇట్లు,

మీ కుమార్తె సుమబాల.

(సశేషం.)

ఎల్లప్పుడూ...

"ఎమరాల్డ్" బనియన్లను ఉపయోగించండి.




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602
Regd. No. 300188